క్లుప్తంగా

22లోపు పోస్టల్ బ్యాలెట్‌కు అవకాశం

ఇంకొల్లు (చినగంజాం): ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించినట్లు తహసీల్దార్ ఎం ప్రమీల శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పర్చూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారికి ఫారం–12ను ఏప్రిల్ 22లోపు సమర్పించాల్సి ఉంటుందని, దాంతో పాటు డ్యూటీ ఆర్డర్, ఓటర్ ఐడీ రెండు సెట్లు ఉంటుందని తెలిపారు.

రేపు ప్రకాశం జిల్లా ఎస్ఎస్ఏ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం

చీరాల రూరల్: ప్రకాశం జిల్లా స్మాల్ సేవింగ్స్ పోస్టల్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం ఈనెల 21న ఉదయం 10 గంటలకు ఒగోలులోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాలులో నిర్వహించనున్నట్లు ప్రకాశం జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ దరియా సాహెబ్ శుక్రవారం ఒక తెలిపారు. ఈసమావేశంలో ముఖ్య అతిథిగా సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీస్ ప్రకాశం డివిజన్ ఒంగోలు, జిల్లా రెవెన్యూ అధికారి ఆర్. శ్రీలతలు పాల్గొంటారని ఆయన తెలిపారు. సమావేశం అనంతరం మధ్యాహ్నం మూడు గంటలకు నూతన కార్యవర్గం ఎన్నిక నిర్వహించనున్నట్లు చెప్పారు. సమావేశానికి జిల్లాలోని ఏజెంట్లు, కార్యవర్గ సభ్యులు పాల్గొనాలని ఆయన కోరారు.

రేపు మోడల్ స్కూల్‌లో ప్రవేశ పరీక్ష

చీరాల అర్బన్: చీరాలలోని ఏపీ మోడల్ స్కూల్‌లో ఆరోతరగతి అడ్మిషన్ కోసం ఆదివారం ప్రవేశపరీక్షను నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జె.సరళ శుక్రవారం ఒక ప్రటకనలో తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన విద్యార్థులు హాల్ టిక్కెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష జరుగుతుందన్నారు. ఓఎంఆర్ షీట్‌లో బ్లూ, బ్లాక్ బాల్ పాయింట్ పెన్ మాత్రమే ఉపయోగించాలన్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించరని, వివరాలకు 94949 46770 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

ఘనంగా సర్దార్ గౌతు లచ్చన్న వర్ధంతి

చీరాల రూరల్: ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న అని పలువురు వక్తలు పేర్కొన్నారు. గౌతు లచ్చన్న వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం గౌడ కళ్యాణ మండపంలో గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా నాయకులు ఆయన చిత్ర పటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. సంఘ అధ్యక్షుడు నాశన రామ కోటేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడారు. గౌతు లచ్చన్న బడుగు, బలహీన వర్గాల వారి హక్కుల కోసం అనేక పోరాటాలు చేశారని కొనియాడారు. కార్యక్రమంలో రిటైర్డు డిప్యూటీ తహశీల్దార్ బాల నరసింహారావు, గుంటి ఆదినారాయణ, ముంతా వసంత కుమార్, యానాదిరావు, రమేష్, బాబురావు, హనుమంతురావు, వీరాస్వామి, మస్తానయ్య, తదితరులు పాల్గొన్నారు.

పుట్టంరాజుకు జేఏసీ ఉగాది సేవా పురస్కారం

అద్దంకి రూరల్: విద్యా రంగం, సమాజసేవా విభాగంలో విశిష్టసేవలు అందిస్తున్న అద్దంకికి చెందిన పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తికి ఉగాది పురస్కారం లభించింది. ఈనెల21న ఒంగోలు గుర్రంవారివీధిలోని రామాలయంలో పుస్కారాన్ని అందుకోనున్నట్లు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

రెండు ఇసుక ట్రాక్టర్ల సీజ్

చినగంజాం: మండలంలోని కడవకుదురు గ్రామంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్‌లను పోలీసులు శుక్రవారం పట్టుకొని సీజ్ చేశారు. పోలీసుల వివరాల మేరకు.. కడవకుదురు గ్రామానికి చెందిన పేరాబత్తుల రామకృష్ణ, షేక్ మీరావలి అనే ఇరువురు అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారు. పోలీసులు వారివురిని పట్టుకొని రెండు ట్రాక్టర్‌లను సీజ్ చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ పీ ప్రకాష్ తెలిపారు.

భార్య మిస్సింగ్‌పై ఫిర్యాదు

చినగంజాం: వివాహిత మహిళ అదృశ్యంపై పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్ వివరాల మేరకు.. మండలంలోని పూలవారిపాలెం గ్రామానికి చెందిన రాచూరి తిరుపతమ్మ ఈనెల 3వతేదీ ఇంటి నుంచి స్కూటర్ తీసుకొని బయటకు వెళ్లి వస్తానని చెప్పి అదృశ్యమైంది. ఆమె భర్త, బంధువులు ఆమె కోసం గాలించి ఫలితం లేకపోవడంతో శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. భర్త రాచూరి రాము అందించిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్‌సీ తెలిపారు.

శింగరకొండ దర్శిని

అద్దంకి: క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయనం, చైత్ర మాసం, ఉత్తర నక్షత్రం, ద్వాదశి తిథి సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు చేస్తారని దేవస్థాన ఏసీ సుభద్ర శుక్రవారం తెలిపారు. క్షేత్రప్రాధాన్యం ఉన్న శనివారం ఆంజనేయ స్వామికి ఇష్టమైన ఆకు పూజ చేస్తే కోరికోర్కెలు నెరవేరుతాయని చెప్పారు. సాయంత్రం 5 గంటలకు పల్లకీ సేవ చేస్తారన్నారు.

ఇచ్చిన హామీలు నెరవేర్చిన ప్రభుత్వం



కరణం వెంకటేష్‌కు మద్దతు ప్రకటిస్తున్న పెద్దబరప యువత



వెంకటేష్, చిమటా సాంబును సన్మానిస్తున్న ఓరుగంటి రెడ్డి యూత్ నాయకులు

- వెంకటేష్‌కు మద్దతు తెలిపిన వాడరేవు యువత

చీరాల టౌన్: చీరాల ఎమ్మెల్యేగా కరణం వెంకటేష్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం.. చీరాల అభివృద్ధిలో తాము భాగస్వాములం అవుతామని వాడరేవుకు చెందిన యువత వైఎస్సార్ సీపీ అభ్యర్థి కరణం వెంకటేష్‌కు తమ మద్దతు తెలిపారు. శుక్రవారం మండలంలోని వాడరేవు గ్రామానికి చెందిన 40 మంది మత్స్యకార యువత వైఎస్సార్ సీపీ అభ్యర్థి కరణం వెంకటేష్‌ను కలిసి తమ మద్దతు ప్రకటించారు. గత ఐదేళ్లలో చీరాలలో జరిగిన అభివృద్ధిలో ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, కరణం వెంకటేష్‌లు ప్రణాళికాబద్ధంగా పనిచేసి సీఎం జగనన్న పూర్తి సహకారంతో చీరాలను అభివృద్ధి చేశారన్నారు. చీరాలలో పెండింగ్ పనులను పూర్తి చేసి వాడరేవులో ఫిషింగ్ హార్బర్ నిర్మాణం త్వరగా పూర్తి అయితే మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. మత్స్యకారులను ఆదుకున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వం, సీఎంగా జగనన్ను, ఎమ్మెల్యేగా కరణం వెంకటేష్‌ను గెలిపించుకు తీరుతామని మళ్లీ అధికారంలోకి వైఎస్సార్ సీపీ తీసుకువచ్చేందుకు సమష్టిగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వాడరేవు పెద్దబరపకు చెందిన ప్రకాష్, ప్రసాద్, మానిక్, పరదేశి, ఇసాక్, ప్రసాద్, నూకరాజు, ఆనంద్, కనకరాజు, కాశీరావు, ప్రశాంత్‌బాబు తదితరులు ఉన్నారు.

చీరాల: మున్సిపాలిటీ 5వ వార్డులో మాజీ కౌన్సిలర్ వంగరు కోటేశ్వరరావు కరణం వెంకటేష్‌కు సంపూర్ణ మద్దతు తెలియజేశారు. కార్యక్రమంలో నాగేంద్రబాబు, అజయ్, దేవేంద్ర, శ్రీశ్రీ, సన్నీ, గుద్దంటి రమేష్, కోటేశ్వరరావు, ఆవుల మధు, వడ్డే శ్రీను, గండి సురేష్, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, వివిధ హోదాలో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వేటపాలెంలో..

వేటపాలెం: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందే విధంగా చేశారని చీరాల వైఎస్సార్ సీపీ అభ్యర్థి కరణం వెంకటేష్ పేర్కొన్నారు. స్థానిక ఓరుగంటి రెడ్డి వీధిలో రాములవారి దేవస్థానం వద్ద శ్రీరామనవమి సందర్భంగా ఏర్పాటు చేసిన సంతర్పణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శుక్రవారం వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓరుగంటి రెడ్లు యూత్ నాయకులతో మాట్లాడారు. ముందుగా రాములవారి దేవస్థానంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పార్టీలకు, కుల మతాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా తీసుకుని ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించారన్నారు. అనంతరం మాజీ ఎంపీ చిమటా సాంబు, వెంకటేష్‌ను యువకులు దుశాలవతో సన్మానించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బొడ్డు సుబ్బారావు, సీతామహాలక్ష్మీ, జమ్మి ప్రసాద్ రెడ్డి, పిన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, కంచి సాంబిరెడ్డి, డాకా రమణారెడ్డి యూవకులు పాల్గొన్నారు.



వెంకటేష్‌కు మద్దతు తెలుపుతున్న 5వ వార్డు నాయకులు

హనిమిరెడ్డికి పెద్ద ఎత్తున యువత మద్దతు



రాజీనామా చేసిన అనంతరం అసెంబ్లీ అభ్యర్థి హనిమిరెడ్డిని కలిసిన వలంటీర్లు

- పార్టీలోకి ఆహ్వానించిన అసెంబ్లీ అభ్యర్థి చిన హనిమిరెడ్డి

అద్దంకి రూరల్/మేదరమెట్ల: అద్దంకి పట్టణానికి చెందిన 20వ వార్డు కౌన్సిలర్ గుంజి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం పార్టీ కార్యాలయంలో అద్దంకి వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి సమక్షంలో 10 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరారు. అలాగే అద్దంకి పట్టణానికి చెందిన 20 యువకులు వైఎస్సార్ సీపీ పట్టణ యూత్ అధ్యక్షుడు గోసాల దుర్గాప్రసన్నా (బన్ను) ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా హనిమిరెడ్డి మాట్లాడుతూ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ పాటు పడాలన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా యువజన విభజన విభాగం కార్యదర్శి వైకుంతం రవితేజ, షేక్ హనీఫ్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

హనిమిరెడ్డికి వలంటీర్ల మద్దతు..

కొరిశపాడు మండలంలోని పమిడిపాడు గ్రామ వలంటీర్లు 30 మంది తమ వలంటీర్లు రాజీనామాలు సమరించిన అనంతరం శుక్రవారం అద్దంకి అసెంబ్లీ వైఎస్సార్ సీపీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డిని కలసి తమ మద్దతు ప్రకటించారు. వీరి వెంట పార్టీ పరిశీలకుడు మారం వెంకారెడ్డి, విక్రమ్ శ్రీదేవి, మండల, నాయకులు, వలంటీర్లు పాల్గొన్నారు.



అదంకిలో పార్టీలో చేరిన వారితో హనిమిరెడ్డి



రాజీనామాలు చేసిన పమిడిపాడు వలంటీర్లతో నాయకులు

అద్దంకి రూరల్: అద్దంకి మండలంలో కొంగపాడు గ్రామానికి చెందిన నలుగురు వలంటీర్లు, అద్దంకి పట్టణంలోని 20వ వార్డుకు చెందిన ఏడుగురు వలంటీర్లు శుక్రవారం తన పదవులకు రాజీనామా చేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలోని నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డిని కలిసి సంఘీభావం తెలిపారు.

వైఎస్సార్ సీపీ కోసమే పనిచేస్తాం..

- పార్టీ మారేది లేదన్న నాయుడువారిపాలెం నాయకులు
- 65 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరిక
- పార్టీలోకి ఆహ్వానించిన పర్చూరు అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ



పర్చూరు అభ్యర్థి యడం బాలాజీ సమక్షంలో వైఎస్సార్‌సీలో చేరిన వలపర్ల వాసులు

కారంచేడు: రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ తరుపునే మేము పనిచేస్తామని.. ఎవరో చెప్పారని మేము పార్టీని మారేది లేదని నాయుడువారిపాలెం గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు పేర్కొన్నారు. మండలంలోని నాయుడువారిపాలెం సర్పంచ్ ఇటీవల టీడీపీలో చేరడంతో ఆయన అనుచరులుగా ఉన్న బీసీ సామాజిక వర్గానికి చెందిన సుమారు 50 కుటుంబాలకు చెందిన వారు శుక్రవారం ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు ఆధ్వర్యంలో ఆపార్టీ పర్చూరు నియోజకవర్గ అభ్యర్థి యడం బాలాజీని చీరాలలోని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఇప్పటి వరకు మేము గ్రామంలో పార్టీ కోసమే పనిచేసామని, ఇకపై కూడా మా కుటుంబాలకు చెందిన వారందరం వైఎస్సార్ సీపీకే ఓటు వేస్తామన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలబడిన మా జగనన్నను ముఖ్యమంత్రినిగా చేడమే మా లక్ష్యంగా పని చేస్తామన్నారు. పర్చూరులో కూడా బాలాజీని గెలిపించుకోవడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దండా చౌదరిబాబు, ఆదిపూడి నాయకులు కారుమూడి సుబ్బారెడ్డి, సుబ్బారెడ్డి, వంశీ, నాయుడువారిపాలెం నుంచి కల్వకుర్తి రామాంజనేయులు, ఎం ఆషిక్, ఉప్పుటూరి అభిషేక్, ఉప్పుటూరి నటరాజ్, ఎం అఖిల్, ఎం అశోక్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అభ్యర్థి యడం బాలాజీతో నాయుడువారిపాలెం బీసీ నాయకులు

వలపర్లలో టీడీపీ నుంచి 15 కుటుంబాల చేరిక..

మార్టూరు: మార్టూరు మండలం వలపర్ల గ్రామ ఎస్సీ కాలనీకి చెందిన టీడీపీ 15 కుటుంబాలు శుక్రవారం వైఎస్సార్ సీపీలో చేరారు. చీరాలలోని యడం బాలాజీ సమక్షంలో వారు పార్టీ కండువా కప్పుకుని వైఎస్సార్ సీపీలో చేరారు. వలపర్లకు చెందిన తాళ్లూరి మోహన్, పుల్లయ్య, రాజేష్, మోజేష్, కారుసాల అశోక్, జఫన్య, మురికిపూడి వంశీ, అజయ్, మేసయ్య, తదితరులు పార్టీలో చేరారు. కార్యక్రమంలో వలపర్ల నాయకులు దావులూరి సుబ్బయ్య, మునగాల సాయి, కోటి నాగులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యంతో చదివితే మంచి ఫలితాలు

బల్లికురవ: విద్యార్థులు లక్ష్యంతో చదివితే మంచి ఫలితాలతో జీవితంలో త్వరగా స్థిరపడవచ్చని బల్లికురవ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అనీల్‌కుమార్ అన్నారు. జిల్లాస్థాయిలో బల్లికురవ కళాశాల విద్యార్థులు మొదటి, రెండు స్థానాలు కైవసం చేసుకోవటంతో శుక్రవారం కళాశాలలో అభినందన సభ నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కష్టపడటంతో పాటు ఇష్టపడి చదివితే తల్లిదండ్రులకు గ్రామానికి, కళాశాలకు పేరు తేవచ్చన్నారు. సీఈసీ గ్రూపులో జిల్లా స్థాయిలో పీవీడి శాయిశ్రీ 913 మార్కులు, కందుకూరి సాగరిక 912 మార్కులతో మొదటి, రెండు స్థానాలు కైవసం చేసుకున్నారు. బైపీసీలో ఎస్ రత్నపాల్ 837 మార్కులు, ఎంపీసీలో జి. శ్రీనివాసరావు 818 మార్కులు, వీ. నాగ త్రివేంద్ర 732 మార్కులు ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరం సీఈసీలో జే చిన రామయ్య 405 మార్కులు, ఎంపీసీలో సరిత 470కి 404 మార్కులు కైవసం కోగా వీరందరిని ప్రిన్సిపల్ అధ్యాపకులు అభినందించారు. సప్లమెంటరీ రాసే మొదటి రెంవసంవత్సం బెటర్మెంటు రాసే మొదటి సంవత్సరం విద్యార్థులకు మే 24 తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 9 గంటలనుంచి మధ్యాహ్నం 1 గంట వరకు స్టడీ అవర్లు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మొదటి సంవత్సరం సీఈసీ, ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో చేరే విద్యార్థులకు అడ్మిషన్లు ప్రారంభించినట్లు ప్రిన్సిపాల్ వివరించారు.



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

దివ్యాంగులు, వృద్ధులకు ప్రత్యేక ఏరాట్లు

జే.పంగులూరు: అంగవైకల్యం, 85 సంవత్సరాలు అంతకంటే ఎక్కువ వయస్సు కలిగిన వృద్ధులకు ఓటు హక్కు వినియోగంచుకునేందుకు ప్రత్యేక ఏర్పాటు చేస్తున్నట్లు తహశీల్దార్ కృష్ణప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని పంగులూరు తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం తహశీల్దార్ కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో బీఎల్ఓల సమావేశం జరిగింది. సమావేశంలో తహశీల్దార్ రవి ప్రకాశ్ మాట్లాడుతూ మండలంలోని 21 గ్రామాల్లో 49 బూత్‌ల పరిధిలో బూత్ వద్దకు వచ్చి ఓటు హక్కు వినియోగించుకోలేని వారు, ఫారం–12 డీని సమర్పించాలన్నారు. అలాంటి వారు ఈనెల 22వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఓలు తదితరులుపాల్గొన్నారు.



బీఎల్ఓలతో మాట్లాడుతున్న తహశీల్దార్ కృష్ణప్రసాద్

ప్రచారంలో దూసుకుపోతున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు



మార్టూరు క్వారీ కుంటలలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



పూనూరులో ఇంటింటి ప్రచారం చేపడుతున్న నాయకులు

మార్టూరు: పర్చూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి యడం బాలాజీ గెలుపు కోసం మార్టూరు మండల నాయకులు స్థానిక క్వారీ కుంటలలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గత ఐదేళ్లలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు మరో ఐదు సంవత్సరాల పాటు కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని వారు అభ్యర్థించారు. అసెంబ్లీ అభ్యర్థి బాలాజీ, ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్‌లను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పఠాన్ కాలేషావలి, ఉప సర్పంచ్ కాకోలు రామారావు, జేసీఎస్ కన్వీనర్ గర్నెపూడి రవిచంద్, రాజా నాయక్, గద్దం మస్తాన్ వలి, కాజా వలి, నాగేశ్వరరావు, కొండ మస్తాన్, అడకా గంగయ్య, మిచ్చిరి బండ శ్రీను, అట్లూరి జయపాల్, బండి ఎలీషా బాబు, వెంకయ్య, మోషే నాయక్ తదితరులు పాల్గొన్నారు.

యద్దనపూడి: జగన్ మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం అయితేనే పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని సర్పంచ్ మేకా సుధాకర్ అన్నారు. మండలంలోని పూనూరు గ్రామంలోని బీసీ కాలనీలో వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఎమ్మెల్యేగా యడం బాలాజీని, ఎంపీగా నందింగం సురేష్‌ను అత్యధిక మోజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు పఠాన్ అయూబ్‌ఖాన్, మేకా సుగుణరావు, బొబ్బేపల్లి శ్రీకాంత్, దేవగిరి సుబ్బారెడ్డి, మేకా అక్కయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇంకొల్లులో ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించిన వైఎస్సార్‌సీపీ

ఇంకొల్లు(చినగంజాం): మండల కేంద్రమైన ఇంకొల్లు అంబేద్కర్ నగర్‌లో మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు బండారు ప్రభాకరరావు ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు గడపకు గడపకు ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ప్రచారాన్ని మొదలు పెట్టారు. బాలాజీని గెలిపించాల్సిందిగా గడపగడపకు వెళ్లి ప్రతి ఒక్కరిని అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల స్థాయి, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. అందరూ వన్స్‌మోర్ జగనన్న అంటూ నినాదాలు చేస్తూ హర్షధ్వానాల మధ్య ప్రచారం నిర్వహించారు.



ఇంకొల్లులో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

22న ప్రసన్నాంజనేయుడి తిరునాళ్ల



బల్లికురవ: మండలంలోని కూకట్లపల్లి గ్రామ సమీపంలోని బొగ్గులకొండ వద్ద వేంచేసియున్న యోగ ప్రసన్నాంజనేయస్వామి 47వ వార్షితిరునాళ్ల సోమవారం నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త తాళ్ల శివశంకరరెడ్డి శుక్రవారం తెలిపారు. అర్చకుడు కె. ప్రసాదశర్మచే ఉదయం 5 గంటల నుంచి ఆంజనేయుడికి ఆకుపూజ, పంచామృతాలతో అభిషేకం ప్రత్యేక అలంకరణ, అంజనేయనామ సంకీర్తన ఏకాహం చేపడుతున్నట్లు చెప్పారు. వేడుకల్లో గ్రామంతోపాలు పరిసర గ్రామాల భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించాలని ధర్మకర్త కోరారు.

వలంటీర్లపై కూటమి మాటలు బాధాకరం



నరసింహారెడ్డిని కలిసి సంఘీభావం ప్రకటించిన ముప్పవరం వలంటీర్లు



రాజీనామాలు సమర్పిస్తున్న దేవరపల్లి గ్రామ వలంటీర్‌లు

- కొనసాగుతున్న వలంటీర్ల రాజీనామా

జే.పంగులూరు: సేవా గుణంతో పనిచేస్తున్న వలంటీర్లపై టీడీపీ, జనసేన నాయకులు చేస్తున్న విమర్శలకు మనస్థాపంగా మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తున్నారు. జే.పంగులూరు మండల పరిధిలోని ముప్పవరం గ్రామానికి చెందిన 14 మంది వలంటీర్లు శుక్రవారం తమ పదవులకు రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వలంటీర్లు అద్దంకి వైఎస్సార్ సీపీ పార్టీ కార్యాలయంలో నియోజక వర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి సోదరుడు నరసింహారెడ్డిని కలిసి వారి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా మాజీ ఏఎంసీ చైర్మన్ పులికం కోటిరెడ్డి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలలో హనిమిరెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలన్నారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ బిజ్జిం శ్రీనివాసరెడ్డి, గ్రామ సర్పంచ్ రౌతు సాంబశివరావు, ఎంపీటీసీ గంగాధర్, గ్రామ నాయకులు శంకర్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ వేల్పుల స్వామి, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

మార్టూరులో 20 మంది..

మార్టూరు/చినగంజాం: మండల కేంద్రం మార్టూరు సచివాలయాలు 1,2,3 వలంటీర్లు రాజీనామా చేశారు. స్థానిక నాయకులు పఠాన్ కాలేషా వలి, రఫీద్, సులేమాన్, సుకుందరావు, మోషేనాయక్, తదితర నాయకుల ఆధ్వర్యంలో 20 మంది తమ రాజీనామా పత్రాలను ఎంపీడీవో జీ నితిన్‌కు ఆయన కార్యాలయంలో అందజేశారు.

- పర్చూరు మండలం ఇనగల్లు గ్రామంలోని ఏడుగురు వలంటీర్‌లు, దేవరపల్లికి చెందిన 8 మంది గ్రామ వలంటీర్‌లు తమ రాజీనామాలను శుక్రవారం ఎంపీడీఓ సీహెచ్ సుబ్బయ్యకు సమర్పించారు. వీరితో పాటు సర్పంచ్‌లు నరిశెట్టి విపిన్ బాబు, పలతోటి లాజర్, నాయకులు గుండు అంకమ్మరావు, శివయ్య పాల్గొన్నారు.



మార్టూరు ఎమ్‌పిడిఒ నితిన్‌కు రాజీనామా పత్రాలను అందజేస్తున్న గ్రామ వలంటీర్లు